# AUXILIARY VERBS

## సహాయక క్రియలు

ఒక Main verb యొక్క tense, voice, state, action లను తెలుపుటకు ఉపయోగపడు క్రియలను "Auxiliary verbs" అంటారు. వీటిని Helping verbs లేక Anomalous verbs అని కూడా అంటారు.

English లో మొత్తం 24 సహాయక క్రియలు (Auxiliary Verbs) ఉన్నాయి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) Am | 2) is | 3) Are | 4) Was | 5) Were | 6) Do |
| 7) Does | 8) Did | 9) Have | 10) Has | 11) Had | 12) Can |
| 13) Could | 14) Shall | 15) Should | 16) Will | 17) Would | 18) May |
| 19) Might | 20) Must | 21) Need | 22) Dare | 23) Used to | 24) Ought to |

ఈ '24' సహాయక క్రియలను ఎలా ఉపయోగించాలో ఉదాహరణలతో సహా ఇవ్వడం జరిగింది. వీటిని శ్రద్ధగా గమనించండి.

**Ex:** 1) I am a boy.
2) He is an actor.
3) You are a boy.
4) They were alone.
5) She was alone.

**Do**: Do అను క్రియ ప్రధాన క్రియగాను (Principal verb) సహాయక క్రియ గాను (Helping verb) ఉపయోగపడుతుంది

'Do' అను క్రియను ప్రధాన క్రియగా ఎలా ఉపయోగిస్తారో తెలుసుకోవడానికి క్రింది వ్యాక్యాన్ని గమనించండి.

**Ex:** I shall do the work.

పై వాక్యంలో 'Do' అంటే (పని) చేయు అను అర్థాన్ని సూచిస్తోంది కనుక ఈ సందర్భంలో 'Do' ని ప్రధాన క్రియగా భావించాలి.

ఇప్పుడు 'Do' అను క్రియ సహాయక క్రియగా (Helping Verb) ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం.

**Ex:** Do you like to eat mangoes?
మీకు మామిడి పండ్లు తినడం ఇష్టమేనా?

పై వాక్యంలో 'eat' అనునది ప్రధాన క్రియ. Do అనునది సమాయక క్రియగా భావించాలి.

**Do, Does, Did** లను ఎప్పుడు వాడాలి?

i)

| Present | Past |
|---|---|
| Do | Did |
| Does | Did |

Do ని First Person (I, we), Second Person (You), Third Person Plural (They) తోనే వాడాలి.

**Ex:** I <u>do</u> not write.

నేను వ్రాయను.

You <u>do</u> not write.

నీవు / మీరు వ్రాయరు.

They <u>do</u> not write.

వారు వ్రాయరు.

Does 'ని' Third Person Singular తోనే వాడాలి (He / She / It).

**Ex :** He does not write.

అతను వ్రాయడు.

She does not write.

ఆమె వ్రాయదు.

వాక్యం గతాన్ని (past tense) సూచించేటప్పుడు 'Did' ని First Person, Second Person, మరియు Third Person లతో వాడాలి.

**Ex :** I / We did not write.

నేను / మేము వ్రాయలేదు.

You did not write.

నీవు లేక మీరు వ్రాయలేదు.

He / She / They did not write.

అతను / ఆమె / వారు వ్రాయలేదు.

| | **First Person** | **Second Person** | **Third Person** |
|---|---|---|---|
| **Singular** | I | You | He, She, It |
| **Plural** | We | You | They |

**<u>HAVE:</u>** కలిగియుండుట అని చెప్పే సందర్భంలో 'Have' వాడవలెను.

**<u>Ex</u> :** I have a car.

నేను ఒక కారు కలిగి ఉన్నాను.

(అంటే నా దగ్గర ఒక కారు ఉంది అని అర్థం)

Have ను "perfect tenses" లో సహాయక క్రియగా ఉపయోగిస్తారు.

**<u>Ex</u> :** Balu has sung a song.

బాలు ఒక పాట పాడెను.

I have made a mistake.

నేనొక పొరపాటు చేసాను.

You have made a mistake.

నొవ్వొక పొరపాటు చేసావు.

Have, Has, Had లను ఎక్కడ ఉపయోగించాలి?

| Present | Past |
|---|---|
| Have | Had |
| Has | Had |

'Have' ను Present Tense లో First Person తో, Second Person తో, Third Person Plural తో మాత్రమే ఉపయోగించాలి.

**<u>Ex</u> :** 1) First person తో (I, we).

I <u>have</u> a book.

నా దగ్గర ఒక పుస్తకం ఉంది.

We <u>have</u> a book.

మా దగ్గర ఒక పుస్తకం ఉంది.

2) Second person తో (you).

You <u>have</u> a book.

మీ దగ్గర ఒక పుస్తకం ఉంది.

3) Third person plural (They = వారు).

They <u>have</u> a book.

వారి దగ్గర ఒక పుస్తకం ఉంది.

'Has' ను present tense లో third person singular తో మాత్రమే వాడవలెను (she / he).

**Ex :** 1) Third person singular తొ.

She has a book.

ఆమె దగ్గర ఒక పుస్తకం ఉన్నది.

He has a book.

అతని దగ్గర ఒక పుస్తకం ఉన్నది.

'Had' ను Past Tense లో First Persons తో, Second Person తో, Third Person తో, వాడవలెను. అంటే వాక్యము గతాన్ని సూచించేటప్పుడు 'Had' ని అన్ని Person లతో వాడవచ్చును.

**Ex** : 1) First Person తొ (I, We).

I had a Book.

నా వద్ద (గతంలో) ఒక పుస్తకం ఉండేది.

We had a Book.

మా వద్ద (గతంలో) ఒక పుస్తకం ఉండేది.

2) Second person తొ (you).

You had a Book.

మీ దగ్గర (గతంలో) ఒక పుస్తకం ఉండేది.

3) Third person తొ (He, She, They).

He had a Book.

అతని దగ్గర (గతంలో) ఒక పుస్తకం ఉండేది.

They had a Book.

వారి దగ్గర (గతంలో) ఒక పుస్తకం ఉండేది.

'**CAN**' ను ఈ క్రింది సందర్భాలలో వాడుతారు.

i) CAPABILITY (సామర్థ్యమును తెలిపే సందర్భంలో).

He can swim.

అతను ఈద గలడు.

ii) PERMISSION (అనుమతి ఇచ్చే సందర్భంలో).

you can go home.

మీరు ఇంటికి వెళ్ళ వచ్చు.

iii) REQUEST (మనవి చేసుకొనే సందర్భంలో).

Can you pass the Salt, please?

దయచేసి ఉప్పును అందిస్తారా?

iv) POSSIBILITY (ఇలా జరగవచ్చు అని చెప్పు సందర్భంలో).

He can be playing.

బహుశా అతను ఆడుతూ ఉండవచ్చు.

'**COULD**' ను ఈ క్రింది సందర్భాలలో వాడతారు.

i) ABILITY IN THE PAST (గతంలో మన సామర్థ్యాన్ని తెలుపు సందర్భంలో).

I could lift a bag of rice when I was 15.

15 సంగల వయస్సులో నేను బియ్యం బస్తా ఎత్తగలిగేవాడిని.

ii) REQUEST (మనవి చేసుకొనే సందర్భంలో).

Could you give me a cup of tea?

నాకు ఒక కప్పు టీ ఇస్తారా?

'**Shall**' ను ఈ క్రింది సందర్భాలలో వాడుతారు.

PREDICTION (ముందుగానే ఊహించి చెప్పే సందర్భంలో).

I shall meet you tomorrow.

నేను రేపు నిన్ను కలుస్తాను.

PROMISE (వాగ్దానము చేయు సందర్భంలో).

I shall take you out on Sunday.

ఆదివారం నేను, నిన్ను బయటకు తీసుకుపోతాను.

SUGGESTION (సలహా ఇచ్చే సందర్భంలో).

Shall we go to the cinema?

మనం సినిమాకు వెళదామా?

**HELP** ప్రశ్నలు వేసే సందర్భంలో First Person తో.

Shall నే వాడాలి Will ని వాడరాదు.

**Ex:** 1) Shall we go there? (ఒప్పు)

Will we go there? (తప్పు)

2) Shall I go there? (ఒప్పు)

Will I go there? (తప్పు)

**WILL** ను ఈ క్రింది సందర్భాలలో వాడుతారు.

i) PREDICTION (ఊహించి చెప్పే సందర్భంలో).

It will rain tomorrow.

రేపు వర్షం పడవచ్చు.

ii) WILLINGNESS (ఇష్టపడి చేయవలసివచ్చు సందర్భంలో).

I will do it for you.

నీ కోసం దీనిని చేస్తాను.

iii) PROBABILITY (ఇలా సాధ్యమగును అని చెప్పే సందర్భంలో).

He will be at school now.

అతను ప్రస్తుతం స్కూల్ వద్ద ఉండవచ్చు.

**<u>MAY</u>** ను ఈ క్రింది సందర్భాలలో వాడుతారు.

<u>PERMISSION</u> (అనుమతి ఇచ్చు సందర్భంలో).

You may go now.

ప్రస్తుతం నువ్వు వెళ్ళ వచ్చు.

<u>REQUEST FOR PERMISSION</u> (అనుమతి కోసం మనవి చేసుకొనే సందర్భంలో).

May I come in?

నేను లోపలికి రావచ్చా?

<u>BENEDICTION</u> (దీవెనలు ఇచ్చు సందర్భంలో).

May God bless you.

దేవుడు దీవించు గాక.

<u>POSSIBILITY</u> (ఇలా జరుగవచ్చు అని చెప్పు సందర్భంలో).

He may be there now.

ప్రస్తుతం అతను అక్కడ ఉండవచ్చు.

**<u>MIGHT</u>** ను ఈ క్రింది సందర్భాలలో వాడుతారు.

<u>POSSIBILITY</u> (ఇలా సాధ్యమగును అని చెప్పే సందర్భంలో).

He said he might come tomorrow.

రేపు రావచ్చు అని అతను చెప్పెను.

<u>SUGGESTION</u> (సలహా చెప్పు సందర్భంలో).

We might visit the zoo on Sunday.

మేము ఆదివారం జూను దర్శిద్దాం.

<u>REQUEST</u> (మనవి చేసుకొనే సందర్భంలో).

Might I use your pen for a while?

కొంచెం సేపు నీ పెన్ను వాడుకోవచ్చా?

**<u>MUST</u>** ను ఈ క్రింది సందర్భాలలో వాడుతారు.

<u>OBLIGATION</u> (తప్పని సరి చేయవలసిన సందర్భంలో).

You must go there to day itself.

నీవు అక్కడకు ఈరోజే వెళ్ళాలి.

<u>NECESSITY</u> (ఇలా చేయాలి అని చెప్పు సందర్భంలో).

You must go there quickly.

నీవు అక్కడకు త్వరగా వెళ్ళాలి.

**<u>NEED</u>** ను ఈ క్రింది సందర్భాలలో వాడుతారు.

i) <u>NECESSITY</u> (అవసరమును తెలుపు సందర్భంలో).

You need not go there.

నీవు అక్కడకు వెళ్లనవసరం లేదు.

She needs some money.

ఆమెకు కొంత డబ్బు అవసరము.

<u>**DARE**</u> ను ఈ క్రింది సందర్భాలలో వాడుతారు.

i) <u>TO EXPRESS COURAGE</u> (ధైర్యము సూచించుటకు).

Dare she go there alone?

ఆమెకు అక్కడికి ఒంటరిగా వెళ్ళే ధైర్యం ఉందా?

<u>**'USED TO'**</u> ను ఈ క్రింది సందర్భాలలో వాడుతారు.

i) <u>HABITUAL ACTION IN THE PAST</u> (గతంలో ఉన్న అలవాట్లను సూచించుటకు).

She used to live in Chennai.

ఆమె చెన్నైలో నివసిస్తూ ఉండేది.

I used to play cricket.

నేను క్రికెట్ ఆడేవాడిని (గతంలో).

<u>**'OUGHT TO'**</u> ను ఈ క్రింది సందర్భాలలో వాడుతారు.

i) <u>DUTY</u> (కర్తవ్యమని తెలుపుటకు).

You ought to help your parents.

నీవు నీ తల్లిదండ్రులకు సహాయపడాలి.



## ARTICLES

Articles ను నామవాచకాల ముందు వాడవలెను. ఆంగ్లభాషలో Indefinite Article అని Definite Article అని రెండు రకాలు ఉన్నాయి.

<u>Indefinite Article</u>:- A, An లను Indefinite Article అంటారు.

<u>Definite Article</u>:- The ని Definite Article అని అంటారు.

<u>A, An లను ఎప్పుడు వాడాలి?</u>

ఇచ్చిన నామవాచక పదాన్ని తెలుగులో వ్రాసుకోవాలి, ఒకవేళ ఆ పదం 'అచ్చు' తో ప్రారంభమైతే దాని ముందు 'An' ను పెట్టాలి. అలా కాక హల్లుతో ప్రారంభమైతే 'A' ను పెట్టాలి.

**<u>Ex</u> :** 1) Aeroplane (ఏరో ప్లేన్) 'ఏ' అను 'అచ్చు' తో ఈ పదం ఏర్పడింది కాబట్టి an aeroplane అని వస్తుంది.

2) Uniform (యూనిఫామ్) 'య' అను హల్లుతో ఈ పదం ఏర్పడింది కాబట్టి a uniform అని వస్తుంది.

మరింత బాగా అర్థం అయ్యేందుకు ఈ క్రింది ఉదాహరణలను గమనించండి.

3) Hour (అవర్స్) – 'అ' అనునది అచ్చు కాబట్టి an hour అనాలి.

4) University (యూనివర్సిటి) – 'య' అనునది హల్లు కాబట్టి a university అనాలి.

a) ఏకవచనంలో ఉండే ప్రతి 'common noun' ముందు ఏదో ఒక article వాడాలి.

**<u>Ex :</u>** 1) This is a Book.
2) Here is an egg.

b) ఒక అనే అర్థము వచ్చేటప్పుడు A/An లను వాడాలి.

**<u>Ex:</u>** 1) I met a European Yesterday.
2) They saw an honest man.

c) బహువచనాల ముందు A/An లను వాడరాదు.

**<u>Ex:</u>** 1) This is a pen (a pens తప్పు).

2) That is an apple (an apples తప్పు).

The నిdefinite article అని అంటారు. దీనిని ఎప్పుడు వాడాలో ఈ క్రింది ఉదాహరణలను బట్టి తెలుసుకుందాము.

a) మొత్తం జాతినంతటిని గురించి మాట్లాడేటప్పుడు 'The' ను వాడాలి.
**<u>Ex:</u>** The horse is a useful animal.

b) నదులు సముద్రాలు, మహా సముద్రాల ముందు The ను వాడాలి.
**<u>Ex:</u>** The Godavari, The Indian Ocean.

c) వార్తా పత్రికల పేర్ల ముందు.
**<u>Ex:</u>** The Hindu, The Indian Express.

d) సంగీత వాయిద్యాల ముందు.
**<u>Ex:</u>** The Violin, The Flute.

e) గ్రహముల పేర్ల ముందు.
**Ex :** The Earth, The Sun.

f) కుదింపు చెప్పినపదముల ముందు.
**Ex :** The U.S.A., The U.K.

g) సంఖ్యావాచక విశేషణాలతో.
**Ex :** The First, The Third.

h) Proper noun ను common nounగా వాడినపుడు.
**Ex :** Kalidasa is the Shakespeare of India.

i) చరిత్ర సంబంధమైన సంఘటనల ముందు.
**Ex :** The quit India movement.

j) Superlative Adjectives ముందు.
**Ex :** The Best, The Highest.

k) ప్రత్యేకించి ఒక వ్యక్తి గురించి చెప్పేటపుడు.
**Ex :** The boy, The girl.

Articles ను క్రింద ఉదహరించిన చోట్ల వాడకూడదు.

a) Proper noun ల ముందు వాడకూడదు.
**Ex :** Ravi, Nagapur.

b) భాషల ముందు వాడకూడదు.
**Ex :** Arabic, French.

c) రిలేషన్స్ (relations) ల ముందు వాడకూడదు.
**Ex :** Father, Aunt.

d) జతలుగా వాడిన నామ వాచకములకు ముందు వాడకూడదు.
**Ex :** They are brother and sister.
**Ex :** The game was interesting from beginning to end.

e) School, College, University, Church, Hospital ల ముందు వాడకూడదు.

f) భోజన వేళల ముందు వాడకూడదు.
**Ex :** Lunch, Dinner.

g) Plural noun ల ముందు వాడకూడదు.
**Ex :** People, Computers, boys, dogs etc.,

h) Uncountable noun ల ముందు article ను వాడకూడదు.
(అంటే లెక్క పెట్టలేని వాటి ముందు వాడకూడదు).
**Ex :** Milk, Water, Honesty, Greatness.

i) 'home' అను పదము వద్ద article ను వాడకూడదు.
**Ex :** Go home.

# PARTS OF SPEECH

Noun (నామ వాచకము) : పేరును తెలుపు పదమును (Noun) నామవాచకము అంటారు. దీనిని రెండు రకములుగా విభజించారు.

**1) Concrete Nouns.** **2) Abstract Nouns.**

**Concrete Nouns** : మనం చూడగలిగే మరియు తాకగలిగే వాటిని తెలిపే పేర్లను concrete nouns అంటారు.

**Ex :** RICE, GOLD, TABLE, CAT.

**HELP** : పైన ఇచ్చిన Akbar అను వ్యక్తిని, Cat, Table, Rice, Gold లను మనం చూడగలం, తాకగలం. కాబట్టి ఇవి concrete nouns క్రిందకు వస్తాయి.

**Abstract Nouns** : మనం చూడలేనివి, తాకలేనివి కాకపోతే వాటిని ఆలోచన చేయగల్గుతాము. ఇటువంటి పేర్లు abstract nouns క్రిందకు వస్తాయి.

**Ex :** HONESTY, GREATNESS, CHILDHOOD ETC.,

**HELP:** HONESTY, GREATNESS ని మనం చూడలేము, తాకలేము, కాకపోతే ఊహించుకోగలం. కాబట్టి ఇవి abstract nouns క్రిందికి వస్తాయి.

**PRONOUN** (సర్వ నామము) : Nounకు బదులుగా వాడే పదమే pronoun. ఒక వాక్యములో ఒకే పేరుని పదే పదే ఉపయోగించ కుండా దాని స్థానంలో pronoun ని ఉపయోగించాలి.

**Ex :** Rajesh is a kind man. He is liked by many.

**HELP** :- పై వాక్యములలో Rajesh అనే Noun కి బదులుగా he అను Pronoun ని వాడడం జరిగింది.

**ADJECTIVE** (విశేషణము) : ఒక నామవాచకము యొక్క గుణాన్ని (quality) గాని, పరిమాణాన్ని (quantity) గాని, స్థితిని (state) గాని తెలిపే పదాన్ని adjective అంటారు.

1) Harika is beautiful.

**HELP** : పై వాక్యంలో beautiful అనే adjective, Harika యొక్క గుణాన్ని తెలుపుతున్నది.

2) Please give me some juice.

**HELP** : పై వాక్యంలో some అనే adjective, juice యొక్క పరిమాణాన్ని తెలుపుతున్నది.

3) Rajesh lay unconscious on the floor.

**HELP** :పై వాక్యంలో unconscious అనే adjective, Rajesh యొక్క స్థితిని తెలుపుచున్నది.

**ADVERB** (క్రియా విశేషణము) : ఒక పని ఎప్పుడు, ఎక్కడ, ఎలా జరుగుతుందో తెలిపే పదాన్ని adverb అంటారు.

**Ex** : Rajesh sang yesterday (నిన్న).

**HELP** : పై వాక్యంలో పని ఎప్పుడు జరిగిందో yesterday అనే adverb సూచిస్తున్నది.

**Ex:** Rajesh sang here (ఇక్కడ).

**HELP** : పై వాక్యంలో పని ఎక్కడ జరిగిందో here అనే adverb సూచిస్తున్నది.

**Ex** : Rajesh sang wonderfully (అద్భుతంగా).

**HELP** : పై వాక్యంలో పని ఎలా జరిగిందో wonderfully అనే adverb తెలియ చేస్తోంది.

**PREPOSITION** (విభక్తి ప్రత్యయము) : pre అనగా ముందు position అనగా స్థానము. కాబట్టి preposition అనగా ముందు వుంచబడిన స్థానము. preposition అనునది ఒక noun కి మరొక noun తో గాని, pronoun తో గాని, adjective తో గానీ,verb తో గాని, adverb తో గాని ఉండే సంబంధాన్ని తెలుపుతుంది.

**Ex**: 1) The book is on the table.
2) He sat under a tree.

**HELP** : మొదటి వాక్యంలో పుస్తకానికి, బల్లకు ఉన్న సంబంధాన్ని 'on' అను preposition తెలియజేస్తున్నది. రెండో వాక్యంలో sat అనే verb నకు tree అనే noun కి under అనే preposition సంబంధాన్ని తెలుపుతున్నది.

**Ex** : at, about, across, along, on etc.

**CONJUNCTION** (సముచ్ఛయము) : రెండు పదాలను లేదా రెండు వాక్యాలను కలిపే పదమే conjunction.

**Ex** : and, but, or, as, so etc.

**INTERJECTION** (ఆశ్చర్యార్థకము) : అకస్మాత్తుగా పొందే భావములు, ఆశ్చర్యము, ఉద్రేకము, ఆనందము, దు:ఖము మొదలైన భావాలను సూచించే పదమే interjection.

**Ex** : Ow! Uh! Wow! etc.



## TENSES

ఆంగ్ల భాషలో మూడు ముఖ్యమైన Tenses ఉన్నాయి.

1) Present Tense.

2) Past Tense.

3) Future Tense.

'Present Tense' ని నాలుగు రకాలుగా వర్గీకరించడం జరిగింది అవి : 1) Simple Present Tense 2) Present Continuous Tense 3) Present Perfect Tense 4) Present Perfect Continuous Tense.

'Past Tense' ని నాలుగు రకాలుగా వర్గీకరించడం జరిగింది అవి 1) Simple Past Tense 2) Past Continuous Tense 3) Past Perfect Tense 4) Past Perfect Continuous Tense.

'Future Tense' ని నాలుగు రకాలుగా వర్గీకరించడం జరిగింది. అవి 1) Simple Future Tense 2) Future Continuous Tense 3) Future Perfect Tense 4) Past Perfect Continuous Tense.

ఆంగ్ల భాషలో ఈ 12 Tenses ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. వీటిని మనం బాగా అర్థం చేసుకుంటే ఆంగ్లభాషపై మంచి పట్టు సాధించవచ్చు. ఈ 12 Tenses ను చక్కటి ఉదాహరణలతో వివరించడం జరిగింది. వీటిని బాగా అభ్యసించండి.

**Simple Present Tense:** ప్రతిరోజూ అలవాటుగా చేసే పనులను తెల్పుటకు దీనిని ఉపయోగిస్తారు.

**Structure** : Subject + present tense + object.
**Ex** : I watch movies.

1) I wake up early in the morning.
   నేను తెల్లవారుజామున తొందరగా లేస్తాను.

2) She works six hours a day.
   ఆమె రోజుకి ఆరు గంటలు పనిచేస్తుంది.

b) విశ్వసత్యాలు తెల్పుటకు Simple Present ను ఉపయోగిస్తారు.

1) The Sun rises in the East.
   తూర్పున సూర్యుడు ఉదయించును.

2) Water boils at 100°C.
   100°C వద్ద నీరు మరుగును.

c) భవిష్యత్తులో ఒక ప్రనాళిక ప్రకారం జరిగే పనులను తెల్పుటకు simple present ను ఉపయోగిస్తారు.

1) Our school opens on 10th of June.
   మా పాఠశాలను జూన్ 10వ తేదీన తెరుస్తారు.

2) My father visits Hyderabad next month.
   మా నాన్న వచ్చే నెల హైదరాబాద్ వెళతారు.

**Simple Present Tense** లో ప్రశ్నలు వేయడం ఎలా?

1) Do they play Hockey?
   వారు హాకీ ఆడుతుంటారా?

2) Do you sing songs?
   నీవు పాటలు పాడుతుంటావా?

3) Why do you go there?
   నీవు అక్కడకు ఎందుకు వెళ్తుంటావు?

4) Does he go to office daily?
   అతను రోజూ ఆఫీసుకు వెళ్తుంటాడా?

5) Does he smoke Cigarettes?
   అతను సిగరెట్లు కాలుస్తుంటాడా?

6) How <u>does</u> he play?
   అతను ఎలా ఆడుతుంటాడు?

**<u>HELP 1</u>** : Simple Present Tense లో do/does లను మాత్రమే helping verbs గా వాడాలి.

**<u>HELP 2</u>** : Do ని First Person (I, We) తో, Second Person (you) తో, Third Person Plural (They) తో మాత్రమే వాడాలి. అందుచేతనే మొదటి మూడు వాక్యాలలో 'Do' ని వాడడం జరిగింది. Does ని Third Person Singular (He, She) తో వాడాలి. అందుచేతనే 4, 5, 6 వాక్యాలలో does ని వాడడం జరిగింది.

**<u>NOTE</u>** :

1) I travel అన్నా I do travel అన్నా ఒక్కటే.
   **<u>Ex</u>**: I travel = I do travel = నేను ప్రయాణము చేస్తాను.

2) He sings అన్నా, he does sing అన్నా ఒక్కటే.
   **<u>Ex</u>** : He sings = He does sing = అతను పాడుతాడు.

**<u>HELP</u>** :

Third Person Singular గనుక వాక్యంలో ఉంటే verb కు 's' ని కలపాలి.

**<u>Ex</u>** : 1) He sing+s = He sings.
2) Giri write+s = Giri writes.

పై వాక్యాలతో He, Giri అనునవి Third person singular కాబట్టి verb కు 's' ని కలపడం జరిగింది.

వాక్యంలో 'does' వాడినప్పుడు Third person singular ఉన్నప్పటికీ verb కు 's' కలపనవసరం లేదు.

**Ex** : 1) He does sing.

2) He does play.

d) కథలను ఇతరులకు చెప్పేటప్పుడు simple present tense ను ఉపయోగిస్తాము.

**Ex** : 1) Pavan Kalyan saves Bhoomika.

పవన్ కళ్యాణ్ భూమికను కాపాడుతాడు.

2) Bhoomika falls in love with Pavan Kalyan.

భూమిక పవన్ కళ్యాణ్‌ను ప్రేమిస్తుంది.

**Present Continuous Tense:** మనం మాట్లాడుతూ ఉన్నప్పుడు లేదా ప్రస్తుతం జరుగుతూ ఉన్న పనులను తెల్పుటకు present continuous tenses ను ఉపయోగిస్తారు.

**Structure**: Subject + am / is / are + verb + ing + object.

**Ex** : I am watching a movie now.

**Ex** : 1) I am swimming in the pool.

నేను ఈత కొలనులొ ఈత కొడుతూ ఉన్నాను.

2) He is swimming in the pool.

అతను ఈత కొలనులొ ఈత కొడుతూ ఉన్నాడు.

3) They are swimming in the pool.

వారు ఈతకొలనులొ ఈత కొడుతూ ఉన్నారు.

**Present Continuous Tense** లో ప్రశ్నలు వేయడం ఎలా?

**Ex** : 1) Are you going to school now?

ఇప్పుడు నీవు స్కూలుకు పోతున్నావా?

2) Is your sister preparing for some examination?

మీ చెల్లెలు ఏదైనా పరీక్షకు తయారవుతున్నదా?

3) Are you working anywhere?

నీవు ఎక్కడైనా పని చేస్తున్నావా?

4) Is she going to Hyderabad?

ఆమె హైదరబాదుకు వెళ్లుచున్నదా?

5) Why are you behaving like this?

నీవు ఇలా ఎందుకు ప్రవర్తిస్తున్నావు?

6) What is she studying now?

ఆమె ఇప్పుడు ఏమి చదువుతున్నది?

**<u>HELP</u> 1** : Present Continuous Tense లో Am / is / Are లలో సరైన వాటిని ఎంచుకొని వాటినే helping verbగా వాడాలి.

**<u>HELP</u> 2** : Subject గనుక First Person Singular (I) ఉంటే 'Am' ని Second Person (you) ఉంటే 'are' ని Third Person Singular (He, She, It) ఉంటే is ని, Third Person Plural (they) ఉంటే 'are' ని ఉపయోగించాలి.

**<u>Present Perfect Tense</u>** : (a) ఇప్పుడే పని పూర్తి అయ్యింది అని చెప్పడానికి present perfect tense ని ఉపయోగిస్తారు.

**<u>Structure</u>** : Subject + have / has + past participle + object.
**<u>Ex:</u>** I have already watched that movie.

**<u>Ex</u> :** 1) He has just gone out.
అతను ఇప్పుడే బయటకు వెళ్ళాడు.
2) They have just come.
వాళ్ళు ఇప్పుడే వచ్చారు.

b) పని గతంలో జరిగిపోయి ఉండి, ఆ పని జరిగిన సమయం ఖచ్చితంగా తెలియనప్పుడు లేదా ఇవ్వనప్పుడు కూడా present perfect tense ను ఉపయోగిస్తారు.

**<u>Ex:</u>** 1) I have seen you somewhere before.
నేను ఇంతకు మునుపు నిన్ను ఎక్కడో చూసాను.
2) He has completed the project.
అతను ప్రాజెక్టు పని పూర్తి చేసాడు.

**<u>HELP</u>** : పై రెండు వాక్యాలలో పని ఫలానా సమయానికి పూర్తి అయ్యింది అని కచ్చితమైన సమయం చెప్పలేదు. కాబట్టి ఇటువంటి వాక్యాలను present perfect tense లోనే వాడాలి అని గుర్తు పెట్టుకోవాలి.

**Present Perfect Tense** లో ప్రశ్నలు వేయడం ఎలా?

**<u>Ex</u>** : 1) Have you seen me anywhere?
నీవు నన్ను ఎక్కడైనా చూశావా?
2) Has he come here?
అతను ఇక్కడకి వచ్చాడా?
3) Has he kept his word?
అతను తన మాటను నిలబెట్టుకున్నాడా?

**<u>HELP</u>** : 1 Present Perfect Tense లో Have / Has లను మాత్రమే Helping Verbs గా వాడాలి.

**<u>HELP</u>** : 2 Have ని First Person (I, we) తో, Second Person (You) తో, Third Person Plural (they) తో, వాడాలి. Has ని Third Person Singular (He, She, It) తో వాడాలి.

**Present Perfect Continuous Tense** : a) గతంలో ఒక సమయానికి పని ప్రారంభమై ప్రస్తుతం కూడా ఆ పని జరుగుతూనే ఉంది అని తెల్పుటకు present perfect continuous tense ని వుపయోగిస్తారు.

**Structure** : Subject + have / has + been + verb + ing + object.
**Ex:** I have been watching this movie since 6 O'clock.

**Ex** : 1) They have been thinking for a long time.
వారు చాలా కాలము నుండి ఆలోచిస్తున్నారు.

2) I have been learning English for two years.
నేను రెండు సంవత్సరాల నుండి ఇంగ్లీషు నేర్చుకొంటున్నాను.

3) They have been living in Hyderabad for ten years.
వారు హైదరాబాద్‌లో 10 సంవత్సరాల నుంచి నివసిస్తున్నారు.

b) ఒక పని ముగిసిన కొద్ది కాలమే అయినప్పటికీ, దాని ఫలితము ప్రస్తుతం కూడా ఉంది అని తెలుపుటకు Present perfect continuous ని ఉపయోగిస్తారు.

**Ex** : 1) He he has been watering the plants. (Now his cloths are wet).
అతను చెట్లకు నీరు పోస్తూ ఉన్నాడు. ప్రస్తుతం అతని బట్టలు తడిగా ఉన్నాయి.

**Present Perfect Continuous Tense** లో ప్రశ్నలు వేయడం ఎలా?

**Ex** : 1) Has he been taking treatment for one year?
అతను 1 సంవత్సరం నుండి చికిత్స పొందుతున్నాడా?

2) Have you been living here since June?
మీరు ఇక్కడ జూన్ నెల నుండి ఉంటున్నారా?

**HELP** : Present Perfect Continuous Tense లో have been / has been లను మాత్రమే helping verb గా వాడాలి.

**Simple Past Tense** : గతంలో జరిగిపోయిన పనులను తెల్పుటకు simple past tense ని వుపయోగిస్తారు.

**Structure**: Subject + past tense + object.
**Ex:** I watched a movie yesterday.

**Ex** : 1) He fell yesterday.
(or)
He did fall yesterday.
అతను నిన్న క్రింద పడెను.

**HELP** : He fell yesterday అన్నా He did fall yesterday అన్నా ఒక్కటే Fell =did+fall కాబట్టి Past = did + present అని గుర్తు పెట్టుకోవాలి.

b) కథలను చెప్పుటకు కూడా simple past tense ని ఉపయోగిస్తారు.

**Ex** : 1) Once upon a time there was a king.

ఒకానొకప్పుడు ఒక రాజు ఉండేవారు.

c) గతంలోని మన అలవాట్లను తెల్పుటకు కూడా simple past tense ని ఉపయోగిస్తారు.

**Ex** : 1) In my youth, I took exercise everyday.

నేను నా యవ్వనంలో రోజూ వ్యాయామం చేసేవాడిని.

2) While in college, he studied 8 hours a day.

అతను కాలేజీలో ఉన్నప్పుడు రోజుకి 8 గంటలు చదివేవాడు.

**Simple Past Tense** లో ప్రశ్నలు వేయడం ఎలా?

**Ex** : 1) Did you learn your lesson yesterday?

నిన్న నీ పాఠాన్ని నేర్చుకొన్నావా?

2) Did you see the movie?

నీవు ఆ సినిమా చూసావా?

3) What did they give you?

వాళ్లు నీకు ఏమి ఇచ్చారు?

**HELP**: Simple Past Tense లో 'Did' ని helping verb గా వాడాలి.

**Past Continuous Tense** ఒక పని గతంలో ఒక నిర్ణీత సమయానికి జరుగుచూ ఉన్నదని తెల్పుటకు past continuous ని ఉపయోగిస్తారు.

**Structure** : Subject + was / were + verb + ing + object.

**Ex:** I was watching a movie by this time yesterday.

1) They were playing cricket yesterday afternoon.

వారు నిన్న మధ్యాహ్నం క్రికెట్ ఆడుతూ ఉన్నారు.

2) When I went his room yesterday, he was sleeping.

నేను నిన్న అతని గదికి వెళ్ళినప్పుడు, అతడు నిద్రపోతూ ఉన్నాడు.

**HELP** : Past Continous Tense లో subject గనుకFirst person singular (I) ఉంటే 'was' ని second person (you) ఉంటే were నిFirst person plural (we) మరియుThird person plural (they) ఉంటే 'were' ఉపయోగించాలి.

**Past Continuous Tense** లో ప్రశ్నలు వేయడం ఎలా?

1) Where were they praying?
   వారు ఎక్కడ ప్రార్థన చేయుచుండిరి?
2) Were they praying?
   వారు ప్రార్థన చేయు చుండిరా?
3) Was Suresh also reading while walking?
   నడుస్తూ వున్నప్పుడు సురేష్ పుస్తకాన్ని చదువుతూ ఉన్నాడా?

**HELP**: Past Continuous Tense లోwas / were లలో సరైన వాటిని ఎంచుకొని వాటినే helping verb గా వాడాలి.

**Past Perfect Tense :** (a) గతములో ఒక సమయమునకు ముందు జరిగిన పనులను తెల్పుటకు past perfect tense ని వాడుతారు.

**Structure** : Subject + had + past participle + object.
**Ex** : I had watched that movie before he came.

1) By 5 O' Clock I had done my homework.
   నేను నా హోమ్ వర్క్‌ను 5 గంటలకల్లా (5 గంటలకు ముందే) వ్రాసేసాను.
2) I had met him in Hyderabad two years ago.
   నేను రెండు సంవత్సరాల ముందు అతనిని హైదరాబాద్‌లో కలిసాను.

b)గతములో జరిగిన రెండు పనులలో ముందు జరిగిన పనిని తెలుపడానికి past perfect ని ఉపయోగిస్తారు. దాని తరువాత జరిగిన పనిని తెలపడానికి simple past ని ఉపయోగిస్తారు.

1) I had seen that film before you saw it.
   నీవు చూడక ముందే నేను అ సినిమా చూసాను.
2) My brother had started crying before I beat him .
   నేను కొట్టక ముందే మా సోదరుడు ఏడుపు ప్రారంభించాడు.

**Help** : I had seen the film before you saw it.

↓ ↓

మొదట జరిగిన పని తరువాత జరిగిన పని.

↓ ↓

(Past perfect లో ఉండాలి) (Simple past లో ఉండాలి)

**Past Perfect Tense** లో ప్రశ్నలు వేయడం ఎలా?

1) Had the train left before you reached the station?
   నువ్వు స్టేషన్‌కు వెళ్ళక ముందే రైలు వెళ్ళిపోయిందా?

2) Had your brother gone to market before you reached home?
   నువ్వు ఇంటికి వెళ్ళేసరికే మీ సోదరులు బజారుకు వెళ్ళిపోయాడా?

**<u>HELP :</u>** Past Perfect Tense లో had ను helping verb గా వాడాలి.

**<u>Past Perfect Continuous Tense</u>** : గతంలో ఒక పని ప్రారంభమై కొంతకాలము వరకు జరిగింది అని తెల్పుటకు past perfect continuous tense ను ఉపయోగిస్తారు.

**<u>Structure</u>** : Subject + had + been + verb + ing + object.
**<u>Ex:</u>** I had been watching a movie from 3 p.m. to 4 p.m. yesterday.

**<u>Ex</u>**: 1) He had been living here from 2000 to 2003.
   అతను ఇక్కడ 2000 to 2003 వరకు నివాసం ఉన్నాడు.

2) She had been talking for a long time when I went.
   నేను వెళ్ళినప్పుడు ఆమె చాలా సేపటి నుండి మాట్లాడుచుండెను.

3) Anil Kumar had been singing songs till he died.
   అనిల్ కుమార్, చచ్చేంత వరకు పాటలు పాడుతూనే ఉన్నాడు.

**Past Perfect Continuous** ప్రశ్నలు వేయడం ఎలా?

**<u>Ex</u>** : 1) Had you been playing for last two hours yesterday?
   నిన్న నువ్వు రెండు గంటల నుండి ఆడుతున్నావా?

2) Had she been sewing? (For a long time when he went.)
   ఆమె కుట్టుచుండెనా? (అతను వెళ్ళినప్పుడు చాలా సేపటి నుండి.)

**<u>HELP</u>** : Past Perfect Continuous Tense లో had been అను helping verb ను వాడాలి.

**<u>Simple Future Tense</u>** : భవిష్యత్తులో జరగబోయే పనులను తెల్పుటకు simple future tense ను ఉపయోగిస్తారు.

**<u>Structure</u>** : Subject + will / shall + present tense + object.
**<u>Ex:</u>** I will watch that movie tomorrow.

**<u>Ex</u>** : 1) She will come on Sunday.
   ఆమె ఆదివారం వస్తుంది.

2) I will do it for you.
   నీ కోసం నేను ఇది చేస్తాను.

3) We shall save money.
   మేము (భవిష్యత్తులో) డబ్బును పొదుపు చేస్తాము.

**<u>HELP</u>** : shall ను ఎప్పుడు ఉపయోగించాలి, will ను ఎప్పుడు ఉపయోగించాలి అన్నది స్పష్టంగా తెలియాలంటే క్రింది పట్టికను గమనించండి.

| | Indefinite | Definite |
|---|---|---|
| First Person (I, We) | Shall | Will |
| Second Person (You) | Will | Shall |
| Third Person (He, She, It, They) | Will | Shall |

**NOTE** : Indefinite అంటే పని జరుగుతుందో జరగదో అని కచ్చితంగా తెలియదు. Definite అంటే పని తప్పకుండా జరుగుతుంది అని అర్థం.

**Ex** : 1) I shall write a story.
నేను ఒక కథను వ్రాస్తాను.

2) I will write a story.
నేను ఒక కథను (తప్పక) వ్రాస్తాను.

3) You shall write a story.
నీవు ఒక కథను (తప్పక) వ్రాస్తావు.

4) You will write a story.
నీవు ఒక కథను వ్రాస్తావు.

5) He shall write a story.
అతను ఒక కథను (తప్పక) వ్రాస్తాడు.

6) He will write a story.
అతను ఒక కథను వ్రాస్తాడు.

**Simple Future Tense** లో ప్రశ్నలు వేయడం ఎలా?

**Ex** : 1) Will you reach there by 5'O Clock?
నీవు అక్కడికి 5 గంటలకల్లా చేరుకుంటావా?

2) When and where will she pray?
ఆమె ఎప్పుడు మరియు ఎక్కడ ప్రార్థన చేస్తుంది?

3) Shall I go there?
నేను అక్కడికి వెళ్ళవచ్చా?

**HELP** : ప్రశ్నలు వేయునప్పుడు, First Person (I, We) తో will ను వాడకూడదు, shall నే వాడాలి.

1) Will I go there? (తప్పు).
Shall I go there? (ఒప్పు).

2) Will we play? (తప్పు).
Shall we play? (ఒప్పు).

**HELP** : Simple Future Tense లోwill / shall లనుhelping verb గా వాడాలి.

**Future Continuous Tense** : భవిష్యత్తులో ఒక నిర్ణీత సమయానికి ఒక పని జరుగుతూ ఉంటుంది అని చెప్పడానికి future continuous tense ను ఉపయోగిస్తారు.

**Structure** : Subject + will / shall + be + verb + ing + object.
**Ex:** I will be watching a movie by this time tomorrow.

**Ex** : 1) He will be swimming by this time tomorrow.

రేపు ఈ సమయానికి అతడు ఈదుతూ ఉంటాడు.

2) Ramu will be playing cricket by 6'O Clock.

రాము 6 గంటలకల్లా క్రికెట్ ఆడుతూ ఉంటాడు.

**Future Continuous Tense** లో ప్రశ్నలు వేయడం ఎలా?

**Ex** : 1) Will you be practising music by this time tomorrow?

రేపు ఈ సమయానికి నీవు సంగీతమును ప్రాక్టీసు చేస్తూ ఉంటావా?

2) Will you be in the train by this time tomorrow?

రేపు ఈ సమయానికి నీవు రైల్లో ఉంటావా?

**HELP** : Future Continuous Tense లో will be / shall be అనుhelping verb ను వాడాలి.

**Future Perfect Tense :** భవిష్యత్తులో ఒక నిర్ణీత సమయానికి ఒక పని పూర్తయిపోతుంది అని చెప్పడానికి future perfect tense ను ఉపయోగిస్తారు.

| | |
|---|---|
| **Structure** : Subject + will / shall + have + past participle + object. | |
| **Ex:** | I will have watched that movie by then. |

**Ex** : 1) She will have come by this time tomorrow.

రేపు ఈ సమయానికి ఆమె వచ్చి ఉంటుంది.

2) It will have rained by this time tomorrow.

రేపు ఈ సమయానికి వాన పడి ఉంటుంది.

b) భవిష్యత్తులో రెండు పనులు జరగబోతున్నప్పుడు మొదట జరగబోయే పనిని తెల్పుటకు కూడా future perfect tense ను ఉపయోగిస్తారు. తరువాత జరుగబోయే పనిని simple present లో చెప్పాలి.

**Ex** : 1) I will have completed my work by the time before you come.

నీవు వచ్చేసరికి నేను నా పని పూర్తి చేసేసి ఉంటాను.

2) He will have left by the time before you go.

నీవు వెళ్ళే సరికి వాడు వెళ్ళిపోతాడు.

**Future Perfect Tense** లో ప్రశ్నలు వేయడం ఎలా?

**Ex** : 1) Will Rakesh have slept by this time tomorrow?

రేపు ఈ సమయానికి రాకేష్ నిద్రపోయి ఉంటాడా?

2) How much lesson will he have learnt by the time you go?

నీవు వెళ్ళునప్పటికి, అతడు ఎంత పాఠము నేర్చుకొని ఉంటాడు?

**HELP** : Future Perfect Tense లో will have / shall have అను helping verb ను వాడాలి.

**Future Perfect Continuous Tense** : భవిష్యత్తులో ఒక సమయానికి ఒక పని జరుగుతూ ఉండి, ఆ పని ప్రారంభం అయిన సమయం కూడా చెప్పుటకు future perfect continuous tense ను ఉపయోగిస్తారు. (లేదా) భవిష్యత్తులో ఫలానా కాలం నుంచి ఒక పని జరుగుతూ ఉంటుంది అని చెప్పుటకు దీనిని వాడుతారు.

**Structure** : Subject + will / shall + have + been + verb + ing + object.
**Ex:** By next March, I will have been watching television for five years.

**Ex** : 1) She will have been quarrelling for two days by this time next month.
ఆమె రేపు నెల ఈ సమయానికి రెండు రోజుల ముందు నుండి కొట్లాడుతూ ఉంటుంది.

2) Raghu will have been playing cards for one hour by this time tomorrow.
రఘు రేపు ఈ సమయానికి 1 గంట నుండి కార్డ్స్ ఆడుతూ ఉంటాడు.

**Future Perfect Continuous Tense** లో ప్రశ్నలు వేయడం ఎలా?

**Ex** : 1) Will she have been grinding the flour for a long time?
ఆమె చాలా కాలము నుండి పిండి రుబ్బుతూ ఉంటుందా?

2) For how long will he have been waiting for the bus?
అతను ఎంత సేపటి నుండి బస్సు కోసము కాచుకొని ఉంటాడు?

**HELP** : Future Perfect Continuous Tense లో have been అను helping verb ను వాడాలి.



# ACTIVE AND PASSIVE VOICE

**Active Voice** : కర్త (doer) తో ప్రారంభింపబడిన వాక్యమును 'Active Voice' అంటారు. ఇంకొక విధంగా చెప్పాలంటే పని చేసే వానితో ప్రారంభింపబడిన వాక్యమును Active voice అంటారు.

**Ex** : The snake swallowed the frog.

పాము కప్పను మ్రింగింది.

పై వాక్యంలో మ్రింగడం అనే పనిని snake చేసింది. కనుక ఈ వాక్యంలో కర్త (doer) పాము అవుతుంది. వాక్యము కర్త (doer) తో ప్రారంభమైనది కాబట్టి, ఇది Active Voice లో ఉన్నదని అంటారు.

**Passive Voice** : కర్మ (receiver) తో ప్రారంభింపబడిన వాక్యమును Passive Voice అంటారు. ఇంకోక విధంగా చెప్పాలంటే పని యొక్క ఫలితం లేదా ప్రభావం పొందేవానితో ప్రారంభింపబడిన వాక్యమును Passive Voice అంటారు.

**Ex** : The frog was swallowed by the snake.

కప్ప పాము చేత మ్రింగ బడింది.

పై వాక్యములో పని యొక్క ఫలితం కప్ప పొందింది. కనుక ఈ వాక్యములో కర్మ (receiver) కప్ప అవుతుంది. వాక్యము కర్మ (receiver)తో ప్రారంభమైనది కాబట్టి, ఇది Passive Voice లో ఉన్నది అంటారు.

**HELP** : The snake swallowed the frog (పాము కప్పను మ్రింగింది) అన్నా The frog was swallowed by the snake (కప్ప పాము చేత మ్రింగబడింది) అన్నా ఒక్కటే. అవసరాన్ని బట్టి దేనినైనా వాడుకోవచ్చు.

కొన్ని సందర్భాలలో వాక్యాన్ని Passive Voice లోనే చెప్పవలసి ఉంటుంది. అలాంటి వాక్యాలు క్రింద ఇవ్వడం జరిగింది. వాటిని శ్రద్ధగా గమనించండి.

**Ex** 1) Petrol is sold here.

ఇక్కడ పెట్రోలు అమ్మబడును.

పై వాక్యంలో petrol ఎవరు అమ్ముతున్నారో ఖచ్చితంగా తెలియదు. అంటే దీని అర్థం వాక్యంలో doer (కర్త) ఎవరో ఖచ్చితంగా తెలియదు. ఇటువంటి సందర్భాలలో మనం తప్పకుండా passive voice లోనే మాట్లాడాలి.

2) Vehicles should not be parked here.

వాహనాలను ఇక్కడ నిలుప రాదు.

3) Rice is grown in A.P.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరి పండుతుంది.

<u>వాక్యం Active Voice లో ఉందా లేక Passive Voice లో ఉందా అని తెలుసుకోవడం ఎలా?</u>

Passive Voice లో ఉండే వాక్యంలో 'Be' form తప్పని సరిగా ఉంటుంది. "Be" form లు మొత్తం ఎనిమిది ఉన్నాయి. అవి am, is, are, was, were, be, being, been.

పైన ఇచ్చిన "Be" form లలో ఏదో ఒక "Be" form ఉండి, దానితో పాటు past participle (verb యొక్క మూడవ రూపం) ఉంటే ఆ వాక్యం passive voice లో ఉంది అని అర్థం. లేని పక్షంలో ఆ వాక్యం active voice లో ఉంది అని అర్థం.

**Ex** : 1) A story is (=be form) written (=past participle) by me. (passive voice)

2) Ravana was (=be form) killed (=past participle) by Rama. (passive voice)

3) Her building has been (=be form) sold (=past participle). (passive voice)

పై మూడు వాక్యాలలో మనం 'be form' లతో పాటు verb యొక్క మూడవ రూపాన్ని (past participle) గమనించవచ్చు. కాబట్టి, ఇవి passive voice లో వున్నాయని పరిగణించాలి.

## RULES TO CONVERT ACTIVE VOICE (STATEMENT) INTO PASSIVE VOICE

| Tense | Active Voice | Passive Voice |
|---|---|---|
| Simple present | Subject + $V_1$ + object<br>I play hockey. | Subject + is/are + $V_3$+object.<br>Hockey is played by me. |
| Present continuous | Subject + am/is/are/+verb+ing+object.<br>I am playing hockey. | Subject + is/are+being+ $V_3$+object<br>Hockey is being played by me. |
| Present perfect | Subject+have/has+ $V_3$+object<br>I have played hockey. | Subject+have/has+been+ $V_3$+object<br>Hockey has been played by me. |
| Present perfect continuous | Subject+have/has+been+verb+ing+object.<br>I have been playing hockey since morning. | No Passive Voice. |
| Simple past | Subject+ $V_2$+object.<br>I played hockey. | Subject+was/were+ $V_3$+object.<br>Hockey was played by me. |
| Past continuous | Subject+was/were+verb+ing+object.<br>I was playing hockey. | Subject+was/were+being+ $V_3$+Object.<br>Hockey was being played by me. |
| Past perfect | Subject + had + $V_3$+object.<br>I had played hockey. | Subject+had+been+ $V_3$+object<br>Hockey had been played by me. |
| Past perfect continuous | Subject+had+been+verb+ing+object.<br>I had been playing hockey<br>from 3 p.m. to 6 pm. Yesterday. | No passive voice. |
| Simple future | Subject+will/shall+ $V_1$+object.<br>I will play hockey. | Subject + will/shall+be+ $V_3$+object.<br>Hockey will be played by me. |
| Future continuous | Subject +will/shall+be+verb+ing+object.<br>I will be playing hockey by this time tomorrow. | No passive voice. |
| Future perfect | Subject+will/shall+have+ $V_3$+object.<br>I will have played hockey by this time tomorrow. | Subject+will/shall+have+been+ $V_3$+object<br>Hockey will have been played by me by this time tomorrow. |
| Future perfect continuous | Subject+will/shall+have been + verd+ing+object.<br>I will have been playing hockey. | No passive Voice. |
| **$V_1$= Present tense, $V_2$= Past tense, $V_3$= Past participle.** | | |

**Interrogative sentences** : (వాక్యం చివర '?' గుర్తు ఉండే వాక్యాలు).

1) Do you write books? (A.V)
A) Are books written by you? (P.V)
2) Did you write books? (A.V)
A) Were books written by you? (P.V)
3) Will you write books? (A.V.)
A) Will the books be written by you? (P.V)

**Imperative sentences:** (verb తో ప్రారంభమయ్యే వాక్యాలు)

1) Open the door. (A.V)
A) let the door be opened (by you).
2) Give me the pen. (A.V)
A) Let the pen be given me (by you).

**Auxiliary verbs:**

1) I can do this project.
A) This project can be done by me.
2) I should do this project.
A) This project should be done by me.



# DIRECT AND INDIRECT SPEECH

**1) Direct Speech** :

ఒక వ్యక్తి చెప్పిన మాటలు తిరిగి అదే విధంగా చెప్పినపుడు దానిని Direct Speech అంటారు.

Ex : She said, "I will go".

**2) Indirect Speech** :

ఒక వ్యక్తి చెప్పిన మాటల యొక్క భావం మరొక వ్యక్తితో చెప్పినపుడు దానిని Indirect speech అంటారు.

**Ex** : She said that she would go.

**HELP** :

1) Quotatings లోపల ఉన్న భాగాన్ని REPORTED SPEECH అంటారు.
   **Ex** : "I will go".
2) Quotations కు బయట ఉన్న భాగాన్ని REPORTING SPEECH అంటారు.
   **Ex** : She said.
3) Reporting Speech లో ఉన్న verb నిReporting verb అంటారు.
   **Ex** : Said ను reporting verb అంటారు.

**Rules for changing Direct into Indirect speech** :

1) Reporting verb గనుక present tense లో ఉంటే Quotations లోపల ఉండే వాక్యములోని verb యొక్క tense ను మార్చనవసరము లేదు.

**Ex** : Q) The teacher says, "Sheela is a good girl". (Direct)
A) The teacher says that Sheela is good girl. (Indirect)

2) Reporting verb గనుక Future tense ఉంటే Quotations లోపల ఉండే వాక్యములోని verb యొక్క tense ను మార్చనవసరము లేదు.

**Ex** : Q) She will tell you, the problem is to be done. (Direct)
A) She will tell you that the problem is to be done. (Indirect)

3) Reporting verb కనుక past tense లో ఉంటే quotations లో ఉన్న వాక్యములోని verbs యొక్క tense లను ఈ క్రింది విధముగా మార్చవలెను.

a) Simple present tence లోని verb ని simple past tense లోనికి మార్చవలెను.

**Ex** : The teacher said, "Sheela is a good girl. (Direct)
The teacher said that Sheela was a good girl. (Indirect)

b) Present continuous లోని verb ని past continuous లోనికి మార్చవలెను.

**Ex** : The teacher said, "Sheela is going to Visakhapatnam". (Direct)
the teacher said that Sheela was going to Visakhapatnam. (Indirect)

c) Present perfect లోని verb ని past perfect లోనికి మార్చవలెను.

**Ex** : The teacher said "Sheela has gone to Visakhapatnam". (Direct)
The teacher said that Sheela had gone to Visakhapatnam. (Indirect)

d) Present perfect continuous లోని verb ని past perfect continuous లోనికి మార్చవలెను.

**Ex** : My friend said to me "I have been waiting for you for a long time". (Direct)
My friend told me that he had been waiting for me for a long time. (Indirect)

e) Shall, will, can, may మొదలగు సహాయక క్రియలు should, would, could, might లుగా మార్చవలెను.

**Ex** : She said, "Sushma will go to Hyderabad". (Direct)
She said that Sushma would go to Hyderabad. (Indirect)

"We shall go to the Zoo", Sumanth said to his friend. (Direct)
Sumanth told his friend that they should go to the zoo. (Indirect)

f) ఒక్కొక్కపుడు quotation లో ఉన్న వాక్యములోని verb past tense లో ఉంటే దానిని past perfect tense గా మార్చాలి.

**Ex** : "Which way did she go?" asked the young boy. (Direct)
The young boy asked which way she had gone. (Indirect)

g) Quotation లోపల Assertive sentence (subject తో ప్రారంభమయ్యే వాక్యం) ఉంటే 'that' ని చేర్చవలెను.

**Ex** : The woman said, "Ramesh, I do not belive your words". (Direct)
The woman told Ramesh that she did not belive his words. (Indirect)

h) Quotations లోపల Imperative sentence (verb తో ప్రారంభమయ్యే వాక్యం) ఉంటే to ని చేర్చవలెను.

**Ex** : I said to them, "Be quiet". (Direct)
I told him to be quiet. (Indirect)
"Close the window", he said. (Direct)
He ordered me to close the window. (Indirect)

i) Quotation లోపల, who, whom, whose, which, what, why, how, when మరియు where అను మాటలతో వాక్యం చివర question mark ఉంటే తిరిగి అవే మాటలు వ్రాయవలెను.

**Ex** : "Whose umbrella is this"? he said. (Direct)
He enquired whose umbrella it was. (Indirect)
"Why are you so sad"? I asked. (Direct)
I enquired why he was so sad. (Indirect)

j) Quotations లోపల (who, whom, whose, which, what, where, why, how & when) వంటి మాటలుగాక మరే ఇతర మాటలతో వాక్యం చివర question mark ఉంటే వాక్యానికి whether గాని if గాని చేర్చవలెను.

**Ex** : Prakash said to Pravalika, “Are you going to the college”? (Direct)
Prakash asked Pravalika whether he was going to the college. (Indirect)

“Do you really come from India”? said the prince. (Direct)
The prince asked whether I really came from India. (Indirect)

**HELP** : పై రెండు వాక్యాలలో whether కి బదులు if ని కూడా వాడవచ్చును.

k) Quotation లో Exclamatory sentence ఉంటే దానిని Assertive sentence గా మార్చి ”that” ను వాక్యములో చేర్చవలెను.

**Ex** : He said, “How terrible”! (Direct)
He exclaimed that it was very terrible. (Indirect)

She said, “May God bless you!” (Direct)
She wished that God might bless me. (Indirect)



## A LIST OF IMPORTANT SENTENCES

ఈ పుస్తకంలో 1300 రకాల ఇంగ్లీష్ వాక్యాలను తెలుగు అర్థాలతో ఇవ్వడం జరిగింది. వీటిని ఈ పుస్తకంలో ఇచ్చిన TENSES ఆధారంగా అర్థం చేసుకుంటే వాక్య నిర్మాణం (SENTENCE STRUCTURE) తో పాటు సందర్భానుసారంగా ఎలా మాట్లాడాలో తెలుస్తుంది.

ఈ ఇంగ్లీష్ వాక్యాలను నోటికి బాగా వచ్చేంత వరకు రోజూ ప్రాక్టీసు చేస్తే అద్భుతమైన ఇంగ్లీష్ మీ సొంతం అవుతుంది.